## అధ్యాయము 48

# యాకోబు చివరి దినములు

యాకోబు ఐగుప్తులో గడిపిన సంవత్సరాల గురించి ఆదికాండము కథనము కొద్దిగా చెప్తుంది; కానీ అతని చివరి రోజులలో, తన యిద్దరి కుమారులైన మనష్షే మరియు ఎఫ్రాయిములను వెంట తీసుకొనివచ్చిన యోసేపు అతనిని దర్శించాడని అది బయలుపరుస్తుంది. యాకోబు చనిపోయే ముందు వారు అతని యొక్క దీవెనలను పొందుకోవాలి.

## యోసేపు యిద్దరి కుమారులను యాకోబు పన్నెండుగురిలో చేర్చుట (48:1-7)

**1ఈ సంగతులైన తరువాత – ఇదిగో నీ తండ్రి కాయిలాగా ఉన్నాడని ఒకడు
యోసేపుతో చెప్పెను. అప్పుడతడు మనష్షే ఎఫ్రాయిములు అను తన యిద్దరు
కుమారులను వెంటబెట్టుకొని పోగా, 2ఇదిగో నీ కుమారుడైన యోసేపు నీ యొద్దకు
వచ్చుచున్నాడని యాకోబునకు తెలుపబడెను. అంతట ఇశ్రాయేలు బలము
తెచ్చుకొని తన మంచముమీద కూర్చుండెను. 3యోసేపును చూచి–కనాను
దేశమందలి లూజుతో సర్వశక్తిగల దేవుడు నాకు కనబడి నన్ను ఆశీర్వదించి 4ఇదిగో
నీకు సంతానాభివృద్ధి పొందించి నిన్ను విస్తరింపచేసి నీవు జనముల
సమూహమగునట్లు చేసి, నీ తరువాత నీ సంతానమునకు ఈ దేశమును
నిత్యస్వాస్థ్యముగా ఇచ్చెదనని సెలవిచ్చెను. 5ఇదిగో నేను ఐగుప్తునకు నీ యొద్దకు
రాకమునుపు ఐగుప్తుదేశములో నీకు పుట్టిన నీ యిద్దరు కుమారులు నా బిడ్డలే;
రూబేను షిమ్యోనులవలె ఎఫ్రాయిము మనష్షే నా బిడ్డలై యుందురు. 6వారి తరువాత
నీవు కనిన సంతానము నీదే; వారు తమ సహోదరుల స్వాస్థ్యమునుబట్టి వారి పేళ్ల
చొప్పున పిలువబడుదురు. 7పద్దనరామునుండి నేను వచ్చుచున్నప్పుడు,
ఎఫ్రాతాకు ఇంక కొంత దూరమున నుండగా మార్గమున రాహేలు కనాను దేశములో
నా యెదుట మృతి పొందెను. అక్కడ బెత్లెహేము ఎఫ్రాతా మార్గమున నేను ఆమెను
పాతి పెట్టితినని యోసేపుతో చెప్పెను.**

**వచనము 1.** యాకోబు తక్షణ మరణానికి సూచన అప్పటికే 47:29లో

కనిపిస్తుంది; అయితే, మరణానికి సమీపించిన అనేకమంది వ్యక్తులు వారు చనిపోక ముందు కొంతకాలం పాటు జీవనాన్ని కొనసాగిస్తారు. 47:29-31 మరియు 48:1-22ను అనుసంధానించడానికి వాక్యము నిర్దిష్ట సమయ సూచికను ఇవ్వదు. బదులుగా, 48:1 సాధారణ వ్యక్తీకరణమైన **ఈ సంగతులైన తరువాత** అనుదానితో మొదలౌతుంది.

ఈ సందర్భంలో, తన **తండ్రి కాయిలాగా ఉన్నాడు**; అతని ఆరోగ్యం క్షీణిస్తుందన్న వార్తను **యోసేపు** అందుకున్నాడు. "కాయిలా"కు హెబ్రీ పదమైన (חָלָה, *chalah*) "బలహీనం" అను అర్థాన్ని కూడ ఇస్తుంది (న్యాయాధిపతులు 16:7, 11, 17). యాకోబు సుమారు 147 సంవత్సరాల వాడు గనుక (47:28), పరిస్థితి తీవ్రమైనదని, బహుశా పెద్దవాడైన పితరుడు ముగించబడతాడని యాకోబు గ్రహించాడు. అందుచేత, **యోసేపు మనష్షే మరియు ఎఫ్రాయిములు అను తన యిద్దరు కుమారులను వెంటబెట్టుకొని** తన తండ్రిని చూడడానికి వెళ్లెను.

**వచనము 2.** యోసేపు యాకోబును (ఇశ్రాయేలు) చూడడానికి వచ్చుచున్నాడని తెలుపబడినప్పుడు, అతడు **బలము తెచ్చుకొని** లేదా "కూడబెట్టుకుని" (NIV) **తన మంచము మీద కూర్చుండెను** (47:31; 49:33).

**వచనము 3.** యాకోబు ఆరోగ్యం క్షీణిస్తున్ననూ, అతనికి మంచి జ్ఞాపకశక్తి ఉండెను. **చాలా** కాలం క్రితం బేతేలు నొద్ద దేవుడు అతనికి చేసిన వాగ్దానములను గుర్తు చేసుకొనెను. ఈ సంగతులన్నీ యోసేపుకు సంబంధించిన తరువాత, **కనాను దేశమందలి లూజులో** (బేతెలు) **సర్వశక్తిగల దేవుడు** [אֵל שַׁדַּי, *'El Shadday*] **నాకు కనబడి నన్ను ఆశీర్వదించెనని** చెప్పడం ప్రారంభించెను (35:6-12 చూడండి).

**వచనము 4.** సంవత్సారాల క్రితం అతడు చేసిన తప్పులను గురించి యాకోబు మాట్లాడలేదు. గిన్నెడు కూరతో జ్యేష్ఠత్వమును అమ్మివేయుటకు తన సోదరుడగు ఏశావును మోసపుచ్చుట గురించి, తన దీవెనలను పొందుకొనుటకు తన తండ్రితో అబద్ధమాడి మోసపుచ్చుటను గూర్చి లేదా రాహేలుకు మరియు కుటుంబ సభ్యులలో కుమారులకు పక్షపాతం చూపుటను గూర్చి గానీ అతడు ఏమీ చెప్పలేదు. అనేక ఇతర నైతిక మరియు ఆత్మీయ నేరాలకు క్షమాపణ చెప్పియుండవచ్చు గానీ, ప్రస్తుతం అతని ధ్యాస దేవుని యొక్క సమృద్ధి దయపై ఉంది. వివరాలపై ఆదారపడి యుండకుండా, "నేను సంవత్సరాల తరబడి చేసిన దానికి బదులుగా దేవుడు నన్ను దీవించెను" అని అతడు చెప్పెను.

**నీకు సంతానాభివృద్ధి పొందించి విస్తరింపజేసి, అతడు జనముల సమూహమగునట్లు** కనాను **దేశమును నీ సంతానమునకు నిత్య** [עוֹלָם, *ʿolam*[1]] **స్వాస్థ్యముగా ఇచ్చెదను** అని దేవుడు యాకోబుతో వాగ్దానం చేసెను. ఇప్పుడు అతనికి క్రొత్త పేరు (ఇశ్రాయేలు), నూతన నిరీక్షణ మరియు నూతన గమ్యం కలిగింది. దేవుడు వారితో చేసిన వాగ్దానములను గూర్చి ఆలోచించుచుండగా, ఐగుప్తు వారి కుటుంబము యొక్క నిజమైన గృహము కాదని యాకోబు యోసేపుకు గుర్తు చేసెను. ఫరో వారికి అనేక దీవెనలను సమకూర్చినప్పటికీ, అబ్రాహాము

యొక్క చట్టబద్ధమైన వారసులుగా కనాను దేశమును వారికిస్తానని దేవుడు వాగ్దానం చేసెను.

**వచమును 5.** తరువాత, **ఐగుప్తు దేశములో** (అతనికి మరియు అసేనతుకు) **పుట్టిన** యోసేపు **యిద్దరు కుమారుల** గురించి యాకోబు మాట్లాడెను (41:50-52). వారు నిజానికి తన మనుమళ్లు[2] అయినప్పటికీ, తన కుమారులుగా **ఎఫ్రాయిమును మరియు మనష్షేను**[3] అంగీకరించుటకు తనకు దైవ అధికారం కలదని చెప్పెను ఎందుకంటె అబ్రాహాము వాగ్దానమును దేవుడు అతనికి ఇచ్చెను. భావంగా, జ్యేష్ఠత్వపు దీవెనలకు అర్హమైన గ్రహీతలుగా తన పెద్ద కుమారుల యొక్క స్థితిని యాకోబు నిరాకరించాడు. ఇది వారి పాపములకు శిక్ష (34:25-30; 35:22; 49:3-7; 1 దినవృత్తాంతములు 5:1, 2). ఎఫ్రాయిమును మరియు మనష్షేలు ఏ విధంగా రెండు గోత్రాల అధికారులుగా పరిగణింపబడ్డారో మరియు స్వాస్థ్యంగా ఇవ్వబడిన వాగ్దాన భూమిలో ప్రత్యేక భాగమును ఎలా పొందుకున్నారు అన్న విషయాల గురించి ఆదికాండము రచయిత భవిష్యత్తు చదువరులకు వివరిస్తునాడు.[4]

**వచనము 6.** అతనికున్న అదనపు **సంతానం** కూడా తన సొంతదిగా పరిగణింపబడుతుందని యాకోబు యోసేపుకు వివరించడం కొనసాగించాడు. ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమిలోకి వచ్చిన ప్రతిసారి, **తమ సహోదరుల స్వాస్థ్యమును బట్టి వారి పేళ్ల చొప్పున** వారు **పిలువబడుదురు.** వేరే మాటలలో, యోసేపు యొక్క అదనపు సంతమేదైనా ఎఫ్రాయిమును మరియు మనష్షేల ప్రాంతాల్లో నివసించవచ్చు.

**వచమును 7.** ఎఫ్రాయిమును మరియు మనష్షేల దత్తతు విషయం గూర్చి సరియైన కారణం చూపించడానికి, యాకోబు గతంలో జరిగిన సంఘటనల వైపు తిరిగాడు. హారాను ప్రాంతమైన **పద్దనరాము** నుండి తన కుటుంబం వచ్చినప్పటి విషయంపై; తన గొప్ప **బాధయైన కనాను దేశములో తన ప్రియమైన రాహేలు మృతిబొందిన** విషయాలపైకి అతని మనస్సు వెళ్లెను. **ఎఫ్రాతాకు (లేదా బెత్లెహేము) ఇంక కొంత దూరమున నుండగా** ఇది **ప్రయాణంలో** జరిగెను. **ఎఫ్రాతా మార్గమున** అతడు **ఆమెను పాతిపెట్టెను** (35:16-20). తన తల్లి యొక్క అకాల మరణం వలన అదనపు కుమారులకు అవకాశం లేదని చెప్పడానికి యాకోబు ఈ కథను చెప్పెను. అందుచేత, యోసేపు కుమారులను యాకోబు తన సొంత కుమారులుగా చేర్చుకున్నాడు, తద్వారా రాహేలు గోత్రాలలో సంఖ్య పెరిగింది.[5]

## మనష్షే మరియు ఎఫ్రాయిముల దీవెనలు (48:8-22)

**[8]ఇశ్రాయేలు యోసేపు కుమారులను చూచి–నీవెవరని అడుగగా [9]యోసేపు– వీరు నా కుమారులు, వీరిని ఈ దేశమందు దేవుడు నా కనుగ్రహించెనని తన తండ్రితో చెప్పెను. అందుకతడు-నేను వారిని దీవించుటకు నా దగ్గరకు వారిని తీసికొనిరమ్మనెను. [10]ఇశ్రాయేలు కన్నులు వృద్ధాప్యమువలన మందముగా ఉండెను**

గనుక అతడు చూడలేక పోయెను. యోసేపు వారిని అతనిదగ్గరకు
తీసికొనివచ్చినప్పుడు అతడు వారిని ముద్దుపెట్టుకొని కౌగలించుకొనెను.
11ఇశ్రాయేలు యోసేపుతో-నీ ముఖము చూచెదనని నేను అనుకొనలేదు గాని
నీ సంతానమును దేవుడు నాకు కనుపరచియున్నాడనగా 12యోసేపు అతని
మోకాళ్ల మధ్యనుండి వారిని తీసికొని అతనికి సాష్టాంగ నమస్కారము చేసెను.
13తరువాత యోసేపు ఇశ్రాయేలు ఎడమచేతితట్టున తన కుడిచేత ఎఫ్రాయిమును,
ఇశ్రాయేలు కుడిచేతితట్టున తన యెడమ చేత మనష్షేను పట్టుకొని వారినిద్దరిని
అతని దగ్గరకు తీసికొనివచ్చెను. 14మనష్షే పెద్దవాడైనందున ఇశ్రాయేలు తన
చేతులను యుక్తిగా చాచి చిన్నవాడైన ఎఫ్రాయిము తలమీద తన కుడిచేతిని మనష్షే
తలమీద తన యెడమచేతిని ఉంచెను. 15అతడు యోసేపును దీవించి – నా
పితరులైన అబ్రాహాము ఇస్సాకులు ఎవనియెదుట నడుచుచుండిరో ఆ దేవుడు,
నేను పుట్టినది మొదలుకొని నేటివరకును ఎవడు నన్ను పోషించెనో ఆ దేవుడు,
16అనగా సమస్తమైన కీడులలోనుండి నన్ను తప్పించిన దూత యీ పిల్లలను
ఆశీర్వదించునుగాక; నా పేరును అబ్రాహాము ఇస్సాకులను నా పితరుల పేరును
వారికి పెట్టబడునుగాక; భూమియందు వారు బహుగా విస్తరించుదురుగాక
అని చెప్పెను. 17యోసేపు ఎఫ్రాయిము తలమీద తన తండ్రి కుడిచెయ్యి
పెట్టుట చూచినప్పుడు అది అతని కిష్టము కాకపోయెను గనుక అతడు మనష్షే
తలమీద పెట్టించవలెనని తన తండ్రి చెయ్యి ఎఫ్రాయిము తలమీద నుండి యెత్తి 18నా
తండ్రి అట్లు కాదు; ఇతడే పెద్దవాడు, నీ కుడిచెయ్యి యితని తలమీద పెట్టుమని
చెప్పెను. 19అయినను అతని తండ్రి ఒప్పక-అది నాకు తెలియును, నా కుమారుడా
అది నాకు తెలియును; ఇతడును ఒక జనసమూహమై గొప్పవాడగును గాని యితని
తమ్ముడు ఇతని కంటే గొప్పవాడగును, అతని సంతానము జనముల
సమూహమగునని చెప్పెను. 20ఆ దినమందు అతడు వారిని దీవించి–
ఎఫ్రాయిమువలెను మనష్షేవలెను దేవుడు నిన్ను చేయును గాకని ఇశ్రాయేలీయులు
నీ పేరు చెప్పి దీవించెదరనెను. ఆలాగు అతడు మనష్షేకంటే ఎఫ్రాయిమును
ముందుగా ఉంచెను. 21మరియు ఇశ్రాయేలు–ఇదిగో నేను చనిపోవుచున్నాను,
అయినను దేవుడు నీకు తోడైయుండి మీ పితరుల దేశమునకు మిమ్మును మరల
తీసికొని పోవును. 22నేను నీ సహోదరులకంటె నీకు ఒక భాగము ఎక్కువగా
ఇచ్చితిని. అది నా కత్తితోను నా వింటితోను అమోరీయుల చేతిలోనుండి తీసికొంటినని
యోసేపుతో చెప్పెను.

**వచనములు 8, 9.** ఈ వచనములో యాకోబు ప్రశ్న వింతగా ఉంది. 48:1, 2, 5 వారిని ఎఫ్రాయిమును మరియు మనష్షే అని చెప్పినప్పటికీ **యోసేపు కుమారులను చూచినప్పుడు వీరెవరు?** అని ఆయన అడిగెను. తన మనుమళ్లను తన కుమారులుగా పరిగణించే లాంచనప్రాయ దత్తతు ప్రక్రియను యాకోబు ప్రారంభించబోతున్నాడు అనేది దీనికి ఒక వివరణ కావచ్చు; దత్తతుకు

లబ్ధిదారులైనవారి యొక్క పేర్లు చట్టరీత్యా పలకాలి. మరణ పడక దీవెనకు కూడా అదే పద్ధతి పాటించడం అవసరం (27:18 చూడండి).[6] అందుచేత, **వీరు నా కుమారులు, వీరిని ఈ దేశమందు దేవుడు నా కనుగ్రహించెనని యోసేపు** యాకోబుతో చెప్పెను. **ఐగుప్తులో** జన్మించిన బహుమతిగా ఇవ్వబడిన తన కుమారుల విషయమై (33:5 చూడండి) యోసేపు దేవుడికి గౌరవం ఇచ్చాడు. **నేను వారిని దీవించుటకు నా దగ్గరకు వారిని తీసికొనిరమ్మని** యాకోబు యోసేపుతో చెప్పెను.

**వచనము 10.** 48:8లో ఉన్న ప్రశ్నకు మరొక కారణం వచనము 10లో మరొక వ్యాఖ్యాన కర్త చేత మరొక సంభావ్య విశ్లేషణ ఇవ్వబడినది: **ఇశ్రాయేలు కన్నులు వృద్ధాప్యమువలన మందముగా ఉండెను గనుక అతడు చూడలేక పోయెను. ఈ స్థితి** 27:1లో ఇస్సాకుకు సమాంతరంగా ఉంది, క్రింది కార్యాలు కూడా తన స్మృతిని గుర్తుచేస్తాయి. **యోసేపు** (అతని కుమారులను) (యాకోబు) **దగ్గరకు తీసికొనివచ్చినప్పుడు, అతడు వారిని ముద్దుపెట్టుకొని కౌగలించుకొనెను** (27:26, 27 చూడండి).

**వచనము 11. నీ ముఖము** [మరల] **చూచెదనని నేను అనుకొనలేదు అని ఇశ్రాయేలు యోసేపుతో** చెప్పెను ఎందుకంటె తన కుమారుడు మరణించాడని అతడు ఎప్పుడో నమ్మెను (37:31-35; 42:36). యాకోబు తన జీవితాంతం అనుభవించిన అపనమ్మకం మరియు దుఃఖము ఉన్నప్పటికీ, అతని నిరీక్షణలు మరియు కలలు కంటే అమితంగా దేవుడు దీవిస్తానని వాగ్దానం చేసినవి నేరవేరినవి. యోసేపు సజీవంగా, క్షేమంగా మరియు ఐగుప్తులో రాజ్య ఉన్నతాదికారిగా ఉండడం చూచుటకు దేవుడు అతనిని అనుమతించడం మాత్రమే కాదు కానీ **నీ సంతానమును దేవుడు నీకు కనుపరచియున్నాడు** అని చెప్పెను.

**వచనము 12.** యోసేపు స్పందన ఏంటంటే మనష్షే మరియు ఎఫ్రాయిమును వారి తాత **మోకాళ్ల మధ్యనుండి** తీసుకోవడం. **ఈ సంఘటనలో** "మోకాళ్లు" అనునది బహుశా సంప్రదాయ భావంగా ప్రసవ సమయంపై ఆధార పడి యుంది. తండ్రి యొక్క "మోకాళ్ల మీద మోయడం" అనేది తండ్రి కుమారులను తన సొంత కుమారులుగా భావించి, చట్టబద్దమైన వారసుడిగా పరిగణించబడడాన్నిఅని సూచిస్తుంది (30:3; 50:23 చూడండి). ఈ సందర్భంలో జరుగుతున్నది ప్రసవం కాదు (యోబు 3:12 చూడండి) గానీ, మనుమళ్లను చట్టపరంగా దత్తతు తీసుకొని యాకోబు కుమారులుగా మరియు వారసులుగా పరిగణించడం.

యాకోబు మోకాళ్ల యొద్ద నుండి తన యిద్దరి కుమారులను తీసివేయడం గురించి స్పష్టపరచడానికి మనష్షే మరియు ఎఫ్రాయిముల వయస్సు వలె అదనపు వివరణ అవసరం. యాకోబు తను మరణించక మునుపు ఐగుప్తులో పదిహేడు సంవత్సరాలు నివసించాడని (47:28), మరియు ఈ సంఘటన జరిగిన సమయానికి అతని మరణము దూరముగా లేదని వాక్యము స్పష్టపరుస్తుంది. పుష్కలంగా ధాన్యము ప్రారంభమవ్వక మునుపే యోసేపు అధికారిగా ఎదిగి మరియు అసేనతు ను భార్యగా చేసికొనెను; తద్వారా కరువు యొక్క మూడవ

సంవత్సరములో యాకోబు మరియు అతని కుటుంబము ఐగుప్తుకు ప్రవేశించుటకు కనీసం పది సంవత్సరాల మునుపే వారు వివాహము చేసుకొనిరి (45:6). ఈ సమయానికి యోసేపు యిద్దరు కుమారులు ఇరవైలలో ఉన్నారు. అందుచేత, 147 సంవత్సరాలు (47:28) కలిగిన తమ తాత మోకాళ్ల యొద్ద కూర్చుని యుండుట అసాధ్యం.[7] యిద్దరు యౌవన కుమారులు యాకోబు మంచము ప్రక్కన, తన మోకాళ్లకు దగ్గరగా, లేదా వారికి ఆనుకొని అను వ్యక్తీకరణమును ఇస్తుంది.

తరువాత, యోసేపు **సాష్టాంగ నమస్కారము చేసెను.** ముందుగా చెప్పిన విధంగా, ఇది అనుకూలమైన వారికి శుభాకాంక్షలు మరియు గౌరవము చూపే పద్ధతి (24:52; 33:3; 42:6; 43:26). యాకోబు తన మనుమళ్లను దీవించాలను తన కోరికను తెలియజేసినప్పటికీ, యాకోబు ఇప్పుడు ఈ కార్యము ద్వార అది చేయమని కోరెను.

**వచనము 13.** ప్రాథమికమైనవి ముగిసిన తరువాత, యోసేపు తన యిద్దరు కుమారులను తన తండ్రి యెదుటనుంచెను. ఎఫ్రాయిము చిన్నవాడు గనుక, **ఇశ్రాయేలు ఎడమచేతితట్టున తన కుడిచేత ఎఫ్రాయిమును** ఉంచెను. అప్పుడు యోసేపు పెద్ద కుమారుడు అనగా గొప్ప దీవెనలు పొందుకొనుటకు హక్కుదారుడైన మనష్షేను **ఇశ్రాయేలు కుడిచేతితట్టున తన యెడమ చేత, పట్టుకొని వారినిద్దరిని అతని దగ్గరకు తీసికొనివచ్చెను.** ఈ పద్ధతి మనష్షేపై,[8] తన ఆదరణ కుడి హస్తమును చాచుటకు వీలుగా, మరియు అతని ఎడమ చేయి సాధారణంగా ఎఫ్రాయిమును ముట్టుటకు వీలుగా ఉంటుంది.

**వచనము 14.** యోసేపు మరియు తన కుమారులకు ఆశ్చర్యంగా, **ఇశ్రాయేలు తన చేతులను యుక్తిగా చాచి చిన్నవాడైన ఎఫ్రాయిము తలమీద తన కుడిచేతిని మనష్షే తలమీద తన యెడమచేతిని ఉంచెను.** తన చేతులను అడ్డంగా పెట్టుట ద్వార ఇలా చేసెను, ఫలితంగా ఇది ఎఫ్రాయిముకు గొప్ప గౌరవమును ఇస్తుంది. ఇది పశ్చిమ ఆసియా సాంప్రదాయానికి విరుద్ధంగా ఉంది, **మనష్షే పెద్దవాడు** గనుక జన్మహక్కు దీవెనలు పొందుకొను వాడు.[9]

పితరుడు చేసిన కార్యమునకు ఈ వివరణలో కారణం ఇవ్వబడలేదు, అందుచేత ఇది కొన్ని ప్రశ్నలను రేపుతుంది. (1) అతడు తనకు తానుగా ఏశావు స్థానం ఆక్రమించి తన తండ్రి దీవెనలను పొందాడు గనుక యాకోబు మనష్షే కంటే ఎఫ్రాయిమును ప్రేమించాడా? (2) ఈ నిర్ణయము తీసుకోడంలో అతనిని నడిపించడానికి భవిష్యత్తును గురించి యాకోబుకు దైవ దృష్టి ఉన్నదా? (3) ప్రవర్తనను గూర్చి న్యాయము తీర్చుటకు కలల యొక్క భావం చెప్పగల జ్ఞానముతో మరియు భవిష్యత్తు జరుగు వాటి కొరకు దేవుడు సిద్ధపరచిన యోసేపు కంటే యాకోబు మంచివాడా? యాకోబు కన్నులు మందముగా ఉన్నప్పటికీ, యోసేపు ఇద్దరు కుమారులను గూర్చి అతని మనసు స్పష్టంగా ఉంది. అందుచేత, అతని తాత కార్యాల వలన, ఆదికాండంలో జన్మహక్కు దీవెనలు పొందుకునే పెద్ద కుమారుల వారి జాబితాలో అనగా: ఇష్మాయేలు, ఏశావు, మరియు రూబేను వారితో

మనష్షే కూడా చేర్చబడ్డాడు. సరైన సమయంలో, చెప్పబడిన ప్రవచనం నెరవేరింది; యోసేపు కుమారులు ఇశ్రాయేలీయుల రెండు గోత్రాలకు అధిపతులయ్యారు, ఎఫ్రాయిము గోత్రం ఉత్తర ఇశ్రాయేలు రాజ్యంలో బలమైనదిగా పనిచేసింది.

**వచనము 15.** యోసేపు తన కుమారుల దీవెనల కొరకై తన తండ్రి యొద్దకు వారిని తీసుకువచ్చిన తరువాత, యాకోబు **యోసేపును దీవించెనని** వాక్యములో చెప్పబడింది. యాకోబు చెయ్యవలసిన దానికి వ్యతిరేకంగా చేసాడన్న ఆలోచనను ఇది మొదటిగా ఇచ్చినప్పటికీ, వచనములు 16 మరియు 20 యోసేపుతో మొదలైన దీవెనలు మొదటిగా అతని కుమారుల కొరకే అని తెలియజేస్తాయి. ఎఫ్రాయిముకు మరియు మనష్షేకు యోసేపు ప్రదానం చేసే దీవెనలు అతనియెదుట నిందారహితుడుగా నడచిన **అబ్రాహామును మరియు ఇస్సాకును** దేవుడు పిలచిన పిలుపుకు సంబంధించి ఉంటుంది (17:1 చూడండి). మరో మాటలలో, తమ పితరుల యొక్క అడుగుజాడలను అనుసరించి వారి వారసత్వమును ముందు తరముల వారికి అందించుటకు ఈ యవ్వనులను కట్టుబాటు చేసే ఆశీర్వాదమును వారు పొందుకోవాలి. తరువాత తరాల వారికి దేవుని వాగ్దానాలపై వారికున్న విశ్వాసం గూర్చి తెలియజేయాలి. ఈ విధంగా, విమోచన చరిత్రలో ఒక భాగంగా వారు ఉంటారు.

తన **జీవిత**మంతటిలో **దేవుడు** తన **కాపరిగా** ఉన్నాడని యాకోబు సాక్ష్యమిచ్చెను (49:24; కీర్తనలు 23:1 చూడండి). వాస్తవానికి, కాపరి తన మందను దొంగల నుండి వాటిని బెదిరించు అడవి మృగాల నుండి రక్షించుటకు కావలసిన నిబద్ధత యాకోబుకు తెలుసు.

**వచనము 16.** దేవుని ఉనికి గురించి మరియు అతని ఉపదేశం గురించి కొన్నిసార్లు యాకోబుకు తెలియకుండా ఉండడం వాస్తవం; కానీ, అతడు వెనుతిరిగి చూచినప్పుడు, అది **సమస్తమైన కీడులలోనుండి** [అతనిని] **తప్పించిన** దేవుని **దూత**[10] అని సాక్ష్యమిచ్చాడు (28:15, 20; 31:3, 11, 42; 35:3; 48:21 చూడండి). **యీ పిల్లలను** (ఎఫ్రాయిము మరియు మనష్షే) దేవుడు **ఆశీర్వదించునుగాక** అని ప్రార్థించి, మరియు అతని **పేరును అబ్రాహాము ఇస్సాకులను** (అతని) **పితరుల పేరును వారికి పెట్టబడునుగాక** అని అడిగెను. చివరిగా, అతని విజ్ఞాపన ఏంటంటే అతని కుమారులు **భూమియందు బహుగా విస్తరించుదురుగాక** (48:20 వ్యాకరణం చూడండి).

**వచనము 17. తన మనుమళ్లను దీవించుటకు యోసేపు తన తండ్రి చేతులు** చిన్న కుమారుని **తలమీద కుడిచెయ్యి పెట్టుట మరియు** అతని ఎడమ చేతిని పెద్ద కుమారుని తలమీద పెట్టుట **చూచినప్పుడు,** అది అతని **కిష్టము కాకపోయెను.** హెబ్రీ వాక్యం అక్షరార్థంగా ఇలా చెప్తుంది "అతని దృష్టికి చెడుగా [יֵּרַע, *ra'a'*] కనిపించెను." NJPSV ప్రకారంగా, "అది తప్పు అని అతడనుకొనెను." అతడు తప్పు చేస్తున్నాడనుకొని యాకోబు పట్ల యోసేపు కలత చెంది యుండవచ్చును. మరొక సంభావ్యం ఏంటంటే తన తండ్రి దృష్టి మందంగా ఉన్నందున మనష్షేకు

ఎఫ్రాయిముకు తేడా తెలియట్లేదని యోసేపు అనుకొని యుండవచ్చును. పరిస్థితిని సరి చేయడానికి, **అతడు మనష్షే తలమీద పెట్టించవలెనని తన తండ్రి చెయ్యి ఎఫ్రాయిము తలమీద నుండి యెత్తెను.** ఇస్సాకు యాకోబు కివ్వవలసిన దీవెనలను ఏశావు మార్చివేసిన విధంగా (27:34-36) అతడు తన తండ్రి దీవెనలను మార్చడానికి ప్రయత్నిస్తున్నాడు.

**వచనము 18.** అగుపడే తప్పును సరిచేయుటకు అతడు "తన తండ్రి చెయ్యిని తలమీద నుండి యెత్తి నప్పుడు", **నా తండ్రి అట్లు కాదు; ఇతడే పెద్దవాడు, నీ కుడిచెయ్యి యితని తలమీద పెట్టుమని** యోసేపు యాకోబుకు వివరించెను. సంప్రదాయం పాటించాలనుకోవడం తప్పన్న విషయం యోసేపు జీవితంలో మొదటి సారి. బాహ్యాపరంగా యోసేపు "చూడగలడు"; కానీ వాస్తవంగా గ్రుడ్డివాడైన యాకోబు, మనష్షే కంటే ఎఫ్రాయిము పట్ల దేవుడు గొప్ప ప్రణాళిక కలిగియున్నాడన్న విషయాన్ని ఆత్మీయ నేత్రాల ద్వార "చూడగలిగాడు." యాకోబు దేవునిచే నడపపడ్డాడు; మరియు యోసేపు అనుకొన్న విధంగా ఎఫ్రాయిముకు గొప్ప దీవెనలు ఇచ్చుట "దుష్టత్వము" లేదా "చెడు" (*ra'a'*) కాదు.

**వచనము 19.** యోసేపు చేత మరల్చబడడాన్ని యాకోబు **ఒప్పలేదు.** చాలా సంవత్సరాల క్రితం తన తల్లి యెహోవాను అడుగడానికి వెళ్లిన (25:22, 23; సంఖ్యాకాండము 23:19, 20, 26) విధంగా నిర్ణయం తన సొంతమైనది కాదు దేవుడిది అని అతడు నమ్మాడు. ఈ కారణముచే, యోసేపు అభ్యంతరాలకు అతని స్పందన అంతే దృఢముగా ఉంది, మరియు తాను చేయుచున్నది తనకు తెలుసు అని పునఃనిశ్చితం చేసింది. పునరావృతం చేస్తూ ఇలా చెప్పాడు, **అది నాకు తెలియును, నా కుమారుడా అది నాకు తెలియును.** అప్పుడు యాకోబు యోసేపుకు వాగ్దానం చేసి మనష్షే ఒక **జనసమూహమై గొప్పవాడగును** అని చెప్పెను. అయితే, ఎఫ్రాయిము, **యితని తమ్ముడు ఇతని కంటే గొప్పవాడగును** ఇతని **సంతానము జనముల సమూహమగుటకు నిర్ణయింపబడెనని చెప్పెను** (ద్వితీయోపదేశకాండము 33:17 చూడండి).

**వచనము 20.** అతని కార్యాలు వివరించిన తరువాత, యాకోబు తన మనవళ్ల దీవెనలను పునరుద్ధరించెను. 48:16 లో, వారిని గురించి మూడో వ్యక్తిలో చెప్పబడింది: "వారిని దీవించి; మరియు నా పేరును వారికి పెట్టబడును". ఇప్పుడు అతడు రెండవ వ్యక్తిని ఉపయోగించి నేరుగా వారిని సంబోధిస్తున్నాడు: **ఎఫ్రాయిమువలెను మనష్షేవలెను దేవుడు** [ఫలవంతంగా] **నిన్ను చేయును గాకని ఇశ్రాయేలీయులు నీ పేరు చెప్పి** [ఉదాహరణగా] **దీవించెదరనెను!** రాహేలు మరియు లేయా మరియు పెరెజు ఇంటివారి యొక్క ఫలములను గూర్చి రూతు 4:11, 12లో ఇలాటి దీవెనలే చెప్పబడినవి.

వారికి పుట్టిన సంతాన సంఖ్యలో, యాకోబు **మనష్షేకంటే ఎఫ్రాయిమును ముందుగా ఉంచెను.** అతని ఆశీర్వాదం ఖచ్చితంగా నెరవేరింది: ఐగుప్తులో ఇశ్రాయేలీయుల సమయం ముగిసే నాటికి, యోసేపు సంతానం 72,700 మంది.

మనష్షే సేన 32,200, ఎఫ్రాయిము సేన 40,500 మంది (సంఖ్యాకాండము 2:18-21).

**వచనము 21.** భూమిమీద యాకోబు సమయం దాదాపు ముగిసింది; మరోసారి, అతడు **యోసేపుతో ఇదిగో నేను చనిపోవుచున్నాను** అని చెప్పెను. మరణం సమీపించింది గనుక, పితరుడు తన తదనంతరంగా కుటుంబమునకు మరియు వారి ఇష్టాల గురించి తెలుసుకొనుటకు యోసేపును వారసునిగా సిద్ధపరచాలనుకున్నాడు. మొదట, ఆత్మీయ వరమును అందజేసాడు: **అయినను దేవుడు నీకు తోడైయుండి మీ పితరుల దేశమునకు మిమ్మును మరల తీసికొని పోవును.** దీవెనలో, సర్వనామాలు అను "మీరు" రెండు సందర్భాల్లో బహువచనం. మొదట బహువచనమైన సర్వనామమును ఉపయోగించుట ద్వార, యోసేపు వారిని ఉపదేశించి మరియు వారి జీవితాలను నిర్వహింస్తుండగా దేవుడు అతని కుటుంబమంతటితో ఉంటాడని యాకోబు చెప్తున్నాడు. బెన్యామీనుతప్ప అతని సోదరులందరూ యోసేపు కంటే పెద్దవారైనప్పటికీ, వారి పితరుడివలె మరియు ఐగుప్తులో దయచూపించే పాలకుడిగా అతడు వారందరిపై "పరిపాలన" చేయాలి (37:5-8; 45:26).

**వచనము 22.** కుటుంబంలో యాకోబు యొక్క ప్రస్తుత అధికారము గురించి చెప్పడానికి, తన యిద్దరి కుమారుల ద్వార వారసత్వంలో యాకోబు అతనికి **ఒక భాగము** ఎక్కువగా ఇచ్చాడు. వాగ్దాన భూమిలో మనష్షే మరియు ఎఫ్రాయిములకు కేటాయింపులు మంజూరు చేయబడాలి. భవిష్యత్తులో, ఈ భూమిని స్వాధీనపరచడంలో, యోసేపు సంతానం (వారి) పితరుల దేశానికి తిరిగి రావాలి (48:21). ఇప్పుడు మరియు భవిష్యత్తులో దేవుడు తన ప్రజలతో ఉండుటను బట్టి మాత్రమే గాక గతంలో అతడు అనుభవించిన దైవాకృతమైన కార్యాలను బట్టి ఇలా జరుగుతుందని యాకోబు చెప్తున్నాడు. దేవుని వాగ్దానాలలో అతని యొక్క విశ్వాసమును కనుపరుస్తున్నాడు. చాలా కాలం క్రితం, దేవుడు (అతని) **కత్తితోను** (అతని) **వింటితోను అమోరీయుల చేతిలోనుండి ఒక** "భాగమును" తీసికొనుటకు యాకోబుకు దేవుడు శక్తినిచ్చెను.

48:22కు సంబంధించి రెండు సమస్యలు ఎదురౌతాయి. మొదటిది "భాగము" అను పదమునకు అనువాదము. హెబ్రీలో שְׁכֶם (*sh$^e$kem*), అనగా "భుజము" లేదా "వీపు" (9:23, 21:14); కానీ ఇది కనాను కేంద్రంలో యాకోబుచే మరియు అబ్రాహాముచే దర్శించబడిన ఒక నగరము యొక్క పేరు (12:6; 33:18).[11] నగరము గూర్చి చెప్పబడినప్పుడు, అదే హెబ్రీ పదమునకు ఆంగ్ల అనువాదము "Shechem" అని కాకుండా "Shekem" అను పదమును ఉపయోగిస్తాయి. గెరీజీము మరియు ఏబాలు పర్వతముల మధ్య వాలుగా ఉండే స్థలంలో నిర్మించబడింది గనుక నగరమునకు బహుశా ఈ పేరు వచ్చియుండవచ్చు.[12] షెకెము గోత్రాల కేటాయింపులో తరువాత మనష్షే కు ఇవ్వబడిన దానిలో ఉంది (యెహోషువ 17:7-9), మరియు అది ఎఫ్రాయిముకు సరిహద్దుగా ఉంది.

రెండవ సమస్య బహు కష్టమైనది, మరియు ఇది తన కత్తితో మరియు తన విల్లుతో అమోరీయుల[13] చేతిలో నుండి ఈ "భాగమును" తీసుకొన్న దానిని గురించి యాకోబు ప్రకటన. యాకోబు ఏ నగరము వ్యతిరేకంగా కత్తులు తీసుకోవడం అనేది బైబిల్ లో ఎక్కడ ఇవ్వబడలేదు. 33:18, 19లో, హమోరు అను షెకెము నగర పాలకుని యొద్ద నుండి యాకోబు కొంత భూమిని కొన్నాడన్న దాని గురించి రచయిత చెప్తున్నాడు; అంతేకానీ, దానికి యుద్ధం లేదు. అధికారి కుమారుడు దీనాపై అత్యాచారం చేయుట వలన షిమ్యోను మరియు లేవీ షెకెము పురుషులందర్ని చంపిరి (34:25). ఈ పోరాటంలో ఇటువంటి క్లుప్త వివరణకు కారణం ఏంటంటే ఈ యిద్దరు కుమారులు అనేకమైన హత్యలు చేసిన విధమును, రక్తపుటేరు తరువాత యాకోబు చేసిన వాటిని (34:30) మరియు అతని మరణ పడక దీవెనలను సూచించుటకు (49:5-7). అయితే, షెకెమీయులకు విరుద్ధంగా యాకోబు కత్తిని మరియు విల్లును తీసుకొనుటను గూర్చి చెప్పబడలేదు.

యుగాలుగా, యూదా మరియు క్రైస్తవ పండితులకు యాకోబు ప్రకటనను ఏ విధంగా అర్థం చేసుకోవాలో కష్టంగా ఉంది. ఇక్కడ కొన్ని చెప్పుకోదగ్గ వ్యాఖ్యాలు ఉన్నాయి:

1. ఈ యిద్దరు సోదరులు షెకెము పురుషులను చంపినప్పుడు స్త్రీలు మరియు పిల్లల యొక్క అరుపులు మరియు ఏడ్పులు ఇతర పట్టణ వాసులను మరియు యాకోబు కుటుంబమును దాసులను జాగృతిపరచకుండా ఈ యిరువురు మాత్రమే షెకెము పురుషులను చంపుట సాధ్యముకాదు అనిపిస్తుంది. ఇది యుద్ధంను ఎక్కువగా చేసి, హమోరు పురుషులకు వ్యతిరేకంగా యాకోబు పురుషులను ఘోరమైన యుద్ధంలో పాలిభాగస్తులుగా చేసింది. ఒకవేళ ఇది ఇలా జరిగితే, యాకోబు తన యిద్దరి కుమారులను చివాట్లు పెట్టి, మరియు తరువాత వచ్చే పితరుల సంతానం మధ్య నాయకత్వంపై నమ్మకం కోల్పోయేవాడు (49:5-7).[14] ఈ ఆలోచనలో ప్రధాన బలహీనత ఏంటంటే షెకెము కొరకు పూర్తి స్థాయి యుద్ధం గురించి బైబిలు పేర్కొనలేదు. అలాగే, ఇశ్రాయేలీయులు హతామార్చబడకుండ, మరణకరమైన బాధలను షెకెమీయులు అనుభవించే అటువంటి యుద్ధం గురించి అర్థం చేసుకోవడం కష్టం.

2. షెకెమీయులను హతమార్చుటలో మరియు షిమ్యోనుతో మరియు లేవీతో నగరమును కొల్లగొట్టుటలో యాకోబు వ్యక్తిగతంగా పాల్గొనక పోయినప్పటికీ, కొన్ని సంవత్సరాల తరువాత దీనిని గురించి అతని యుద్ధమని చెప్పాడు ఎందుకంటె తన కుమారులు చేసింది అతని కార్యంగా చెప్పబడింది.

3. అతని కత్తి మరియు విల్లు ద్వార అమోరీయులపై యాకోబు జయము షెకెము కొరకు మరో యుద్ధము దీనిని గూర్చి ఆదికాండములో ఇవ్వబడలేదు. అయితే, యాకోబు మరియు అతని పరివారం షెకెము ప్రాంతం నుండి యాభై మైళ్లు దక్షిణాన ఉన్న హేబ్రోనుకు కదలినప్పటి 34 అధ్యాయం ముందు లేక తరువాత చారిత్రిక కథనంలో ఈ సన్నివేశమును అమర్చుట కష్టము.

4. 147 సంవత్సరాల వయస్సులో, సంఘటనను గూర్చిన పూర్తి వివరణ యాకోబుకు జ్ఞాపకం లేదు; అందుచేత, దీనిని అమోరీయులపై అతని విజయంగా భావించాడు. ఈ వివరణ సందేహమైనది; అధ్యాయము 48 యాకోబు శరీరం క్షీణించినప్పటికీ, అతని మానశ్శక్తి ఇంకను బలంగా ఉందని తెలియజేస్తుంది.

సాధ్యమయ్యే ఈ పరిష్కారాలు వాస్తవమైనవి కావు. కత్తి మరియు విల్లు చేత శత్రువులపై పితరుని విజయము గురించి ఈ చరిత్రాధారాలు లేవు గనుక, యాకోబు ప్రకటన ఎప్పటికీ పరిష్కరించే అవకాశం లేక తికమక పెట్టె సమస్యగానే మిగిలిపోయింది.

# అన్వయము

## ఒక పరిపక్వ విశ్వాసం (47:28–48:22)

ఆదికాండము యొక్క ముగింపు అధ్యాయాలలో యాకోబు యొక్క గుర్తింపు కాలం గడిచే కొద్దీ పెరిగిన విశ్వాసం గల పెద్దవాడైన పితరుని వలె ఉంది. అతడు తన తప్పిదముల ద్వారా ఎదిగి జీవిత తుఫానులను ఎదురించాడు. భూమిపై అతని అంత్య దినాల్లో, తన సంతానం కూడా ఇటువంటి విశ్వాసమును పొందుకున్నారో లేదో నికరం చేయాలనుకున్నాడు. దేవుని యందు ఒక లోతైన నమ్మకం కలిగియుండుటకు అతని ఉదాహరణ మనలను కదిలించాలి.

*ఒక పరిపక్వ విశ్వాసం దేవుని అంతిమ వాగ్దానాలు నెరవేరతాయను నిరీక్షణ కలిగిస్తుంది.* విదేశంలో యాకోబుకు మరణం దగ్గర పడింది; మరియు, ఐగుప్తులో యోసేపుతో అతని కుటుంబం తిరిగి కలుసుకొని, ఫరో ఇచ్చుఆతిధ్యము నిమిత్తమై ఆనదించినను, ఐగుప్తు వారి శాశ్వత స్థలం కాదని వృద్ధుడైన పితరుడు జ్ఞాపకం చేసుకున్నాడు. తన తాతయైన అబ్రాహాముకు, తన తండ్రియైన ఇస్సాకుకు మరియు తన ప్రియ భార్యయైన రాహేలుకు దూరంగా పాతిపెట్టబడతాననే ఆలోచనను అతడు భరించలేక పోయెను. అందుచేత, అతని దేహమును ఐగుప్తులో కాక కుటుంబ సమాదిస్థానమైన: మక్పేలా గుహ వద్ద విధిపూర్వకంగా సమాధి చేయుటకు కనానుకు దానిని తిరిగి రవాణ చేస్తానని యోసేపు యాకోబుతో ప్రమాణం చేసెను (47:29-31; 50:13).

యాకోబుకు దేవుని వాగ్దానములు తెలుసు: నాలుగు వందల సంవత్సరాల తరువాత, వాగ్దాన దేశమైన కనానుకు ఐగుప్తు నుండి అతని సంతానం వస్తారు (15:13-16). ఒకవేళ అతడు తన పితరులతో పాతి పెట్టబడినట్లయితే, అప్పుడు అతడు, ఒక కోణంలో, మహిమలో వారితో ఉంటాడు. తన తండ్రి తనను అభ్యర్థించిన ప్రకారం యోసేపు చేస్తానని ప్రమాణం చేసిన తరువాత, "అప్పుడు ఇశ్రాయేలు తన మంచపు తలాపిమీద వంగి దేవునికి నమస్కారము చేసెను" (47:31). హెబ్రీ రచయిత దీనిని యాకోబు జీవితంలో చివరి కార్యముగా అనువదించాడు-

ఆరాధిస్తుండగా విశ్వాసంలో మరణించడం (హెబ్రీ. 11:22).

పితరుల సమయంలో, మరణము తరువాత జీవము గురించి దేవుని ప్రజలకు ఎటువంటి ప్రత్యేకమైన వాగ్దానం లేదు, అదేమనగా లాజరు సమాధి వద్ద తన శిష్యులకు యేసు తరువాత ఇచ్చినది (యోహాను 11:21-27); కానీ విశ్వాసం ద్వార మరణము ముగింపు కాదని వారు గ్రహించారు. పాత నమ్మకమైన వారు "వీరందరు ఆ వాగ్దాన ఫలము అనుభవింపక పోయినను, దూరమునుండి చూచి వందనము చేసి, తాము భూమిమీద పరదేశులమును యాత్రికులమునై యున్నామని ఒప్పుకొని, విశ్వాసముగలవారై మృతినొందిరి" (హెబ్రీ. 11:13) అని హెబ్రీ రచయిత చెప్పాడు. వాస్తవంగా, వారి జీవితాల కొరకు పాత నిబంధన ఘనులు ప్రాంతాలవారీగా తరలి, విగ్రహారాధన, పాపం, హింస, మరియు అవినీతితో బాధపడుతున్న వారి ప్రపంచమునకు బదులుగా వారు "నగరము" మరియు "మరి శ్రేష్ఠమైన దేశమును" వెదకుచున్నారు (హెబ్రీ. 11:16). బహుశా వారు దాని గురించి పూర్తిగా గ్రహించకుండ- వారు కోరుకున్నది "పరలోకసంబంధమైన దేశము" ఎందుకంటె భూమిపై అటువంటి సమాధానం మరియు భద్రత కలిగిన స్థలము లేదని వారు గ్రహించారు (హెబ్రీ. 11:16).

యెరూషలేము పతనానికి ముందు (క్రీ.శ. 70), మొదటి శతాబ్దంలో నివసించిన యూదా క్రైస్తవులు భవిష్యత్తును గూర్చిన భద్రత మరియు నిరీక్షణ సందేశంను కలిగి యున్నారు. స్పష్టంగా, జాతీయవాద యూదుల ఒత్తిడి వలన, వారిలో కొంతమంది యేసుక్రీస్తు వారి రక్షకుడుగా మరియు ప్రభువుగా వారికున్న విశ్వాసమును విడిచిపెట్టె ప్రమాదంలో ఉన్నారు (హెబ్రీ. 3:12-14). యూదుల ఆచారాలు మరియు దేవాలయపు ఆరాధన వైపు ఒక నూతన సమర్పణ వైపుకు అనేకమంది ఆకర్షింపబడ్డారు. పాప పరిహారార్థ బలిగా జంతువుల బలులను నమ్ముట వారు మరలా ప్రారంభించారు (హెబ్రీ. 10:1-4). అదనంగా, వారి జీవితకాలంలో జరుగునని యేసు చెప్పిన (లూకా 21:20-24), రోమీయుల చేతిలో యెరూషలేము పతనమును తప్పించుకొనుటకు దహనబలులు ఒక మార్గమని వారు యోచించారు (హెబ్రీ. 10:25-29). కొన్ని విధాలుగా, క్రైస్తవ యుగములోని ఈ దేవుని ప్రజలు పాత నిబంధన విశ్వాస వీరులు కలిగియున్న ఆలోచనలనే కలిగియున్నారు. వారు "మరి శ్రేష్టమైన దేశమును (పట్టణమును), అనగా పరలోకసంబంధమైన దేశమును కోరుచున్నారు"; మరియు దేవుడు "వారికొరకు పట్టణము సిద్ధపరచియున్నాడు" (హెబ్రీ. 11:16).

క్రీస్తునుండి మన సందేశం ఏంటంటే మనం నిజమైన గృహం కొరకు యెరూషలేము వైపు లేదా భూసంబంధమైన పట్టణం కొరకు చూడకూడదు. "నిలువరమైన పట్టణము మనకిక్కడ లేదు గాని, ఉండబోవుచున్నదాని కోసము ఎదురుచూచుచున్నాము (హెబ్రీ. 13:14). యేసు యందు "విశ్వాసంలో సంపూర్ణ నిశ్చయిత కలిగి" మరియు "నిరీక్షణ"తో "సీయోను కొండకును జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకును, వేవేల కొలది

దేవదూతలయొద్దకును, పరలోకమందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమునకును వారి మహోత్సవమునకు" వచ్చితిమని హెబ్రీ రచయిత చెప్పగలడు (హెబ్రీ. 12:22, 23).

*దేవుడు గతంలో చేసిన దీవెనలను జ్ఞాపకం చేసుకొనుచుండగా పరిపక్వ విశ్వాసం భవిష్యత్తు కొరకు నిశ్చయతను కలిగిస్తుంది.* యాకోబు మరణమును సమీపిస్తుండగా, యోసేపు తన యిద్దరి కుమారులైన మనష్షే మరియు ఎఫ్రాయిముతో వచ్చెను. పెద్దవాడైన పితరుడు చేసిన మొదటి పని ఏంటంటే దేవుని గొప్ప వాగ్దానములను సమీక్షించెను:

> కనాను దేశమందలి లూజులో సర్వశక్తిగల దేవుడు నాకు కనబడి నన్ను ఆశీర్వదించి, "ఇదిగో నీకు సంతానాభివృద్ధి పొందించి నిన్ను విస్తరింపచేసి నీవు జనముల సమూహమగునట్లు చేసి, నీ తరువాత నీ సంతానమునకు ఈ దేశమును నిత్యస్వాస్థ్యముగా ఇచ్చెదనని సెలవిచ్చెను (48:3, 4).

అతని కుమారులు నగర పురుషులను మోసం చేసి హత్య చేసి వారి ధనమును, మందను, భార్యలను, మరియు బిడ్డలను దొంగిలించిన తరువాత అతడు మరియు అతని కుటుంబము షెకెమును విడిచి పారిపోతున్నప్పుడు దేవుడు చొరవ తీసుకొని అతనికి వాగ్దానాలు చేసెను (34:25-29). వాస్తవానికి,ఇతర కనానీయుల పట్టాణాల్లో మరియు ఆ ప్రాంత గ్రామాల్లో నుండి ప్రతీకారం వస్తుందని భయపడ్డారు; కానీ "దేవుని భయమును ఆ చుట్టున్న పట్టణములమీద నుండెను", తద్వారా "వారు యాకోబు కుమారులను తరుమలేదు" (35:5). దేవుడు యాకోబుతో మాట్లాడి బేతేలు (లూజు)లో ఆయనకు బలిపీఠంను కట్టమని చెప్పెను. తన గుంపు నుండి విగ్రహారాధనను యాకోబు తొలగించాలి. వారి వస్త్రములు మార్చుకొని మరియు వారిని శుద్ధీకరించుకోవాలి; అప్పుడు దేవుడ్ని ఆరాధించుటకు యాకోబు బలిపీఠం కట్టగలడు.షెకెములో వారు పాల్గొన మోసం, హత్య, దొంగతనం, మరియు విగ్రహారాధనను నిజమైన దేవుడు భరించలేడని ఆయన ప్రజలు గ్రహించాలి (35:1-3).[15] యాకోబు కుటుంబము మరియు వారితో ఉన్నవారు చేసిన ఆరాధనకు మూలం ఏంటంటే దేవుడు ఎవరు మరియు వారిని భౌతిక పరంగా శత్రువుల నుండి రక్షించుటకు ఆత్మీయంగ వారి పాపముల నుండి రక్షించుటకు ఆయన ఏమి చేశాడు అన్న విషయం గూర్చి వారి జ్ఞాపకముంచుకోవడమే.

యాకోబు తన కుమారుడైన యోసేపు యెదుట మరియు తన మనవళ్లుయైన మనష్షే, ఎఫ్రాయిముల యెదుట జ్ఞాపకం చేసినప్పుడు, బేతెలుకు రెండవ ప్రయాణంలో దేవుడు వాగ్దానం చేసిన దీవెనలు అదే స్థలంలో ఇరవై సంవత్సరాల క్రితం చేసిన వాగ్దానమును పోలి యున్నదని జ్ఞాపకం చేసికొనెను (28:12-15; 35:11, 12). అంతేగాక, దేవుడు అబ్రాహాముతో చేసి పునరుద్ఘాటించిన అవే వాగ్దానములో దానిలో ఉన్నాయి (12:1-3; 17:1-8). దేవుడు తాను "సర్వశక్తిగల

దేవుడని" కనుపరచుకొన్నది (17:1) "విశ్వాసులకు తండ్రిగా" అతనిని దీవించుటకు మరియు ఆయన సంతానమును దీవించుటకు ఏ శక్తీ ఏ బలగం కూడా ఆయనను ఆపలేదు అని సూచించుటకు (రోమీయులకు 4:16 చూడండి). వ్యతిరేకంగా, వారిని అనేక జనములుగా ఆయన చేస్తాడు. అబ్రాహాము, ఇస్సాకు, మరియు యాకోబు యొక్క సొంత వారసులకు మరి గొప్ప ఆశీర్వాదములు దాయబడి ఉన్నాయి, వారు ఐగుప్తులో ఫలించి వృద్ధిచెంది గొప్పజనమగుదురు. వారి సంతానం వాగ్దాన దేశమైన కనానుకు వెళ్తారు అక్కడ దేవుని నిబంధనలు మరియు రాజుల పరిపాల క్రింద జీవిస్తారు (15:13-16, 18; 17:6, 7). వాస్తవంగా, ఇవన్నీ, భవిష్యత్తులో తరాలు; అయితే, దేవుని వాగ్దానమును గూర్చిన జ్ఞానం పితరులకు ఒక ప్రత్యేక గుర్తింపును ఇచ్చింది. వారెవరో, ఎక్కడి నుండి వచ్చారో, యెక్కడికి వెళ్తున్నారో వారికి తెలుసు. దేవుని కృప ద్వార వారు గమ్యమునకు చేరు పిల్లలు.

అబ్రాహాముకు ఇవ్వబడిన ప్రత్యేక వాగ్దానాలే సువార్త సందేశమునకు ప్రారంభం. పితరుడను తన దేశమును విడచి ఒకరోజు తనకు మరియు తన సంతానమునకు కలగబోవు దేశమునకు వెళ్లమని అడిగినప్పుడు దేవుడు తన ప్రణాలికలను విశదపరచెను (గలతీయులకు 3:8, 9). పితరుల విశ్వాసము క్షీణించినప్పుడల్లా, దేవుడు తన వాగ్దానములను వారికి జ్ఞాపకం చేసెను. దేవుని ప్రజల వలె మనం ఎవరము, ఇక్కడ మనం ఎందుకు ఉన్నాము, లేదా ఎక్కడకు వెళ్తున్నాము అన్నవాటిని గూర్చి మనం ఎప్పుడూ మర్చిపోకూడదు. గలతీ లో ఉన్నటువంటి క్రైస్తవులను గూర్చి పౌలు మాట్లాడినప్పుడు, వారందరూ దేవుని బిడ్డలని ఒత్తి చెప్పాడు. ఈ విధంగా వ్రాసాడు,

> యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు (గలతీయులకు 3:26-28).

క్రీస్తు సువార్తను అబ్రాహాముకు దేవుడిచ్చిన శుభవార్తతో కలపడం ద్వార అపొస్తులుడు తన ఆలోచనను ముగించెను: "మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు" గలతీయులకు 3:29).

వాస్తవంగా, సుదూర భవిష్యత్తులో ఉంచబడిన దీవెనలన్నిటినీ యాకోబు గ్రహించలేదు, కానీ తనకు తన కుటుంబమునకు ప్రత్యేకమైన గమ్యం ఉన్నదని అతనికి తెలుసు. చాలా సంవత్సరాల తరబడి, తన తండ్రి జీవితంలో మరియు తాత జీవితంలో దేవుడు ఇంతకు ముందు పనిచేస్తున్న విధంగా, అతని జీవితంలో కూడా పనిచేస్తున్నాడు. ప్రపంచమంతటికి దీవేనగా ఉండుటకు ఆయన కొంతమంది ప్రత్యేకమైన ప్రజలను లేవనెత్తుతున్నాడు. ఐగుప్తులో యాకోబు వ్యక్తిగతంగా

"సర్వశక్తుడైన" దేవుని పనికి సాక్ష్యమిచ్చాడు (35:11; 43:14; 48:3): తన కుటుంబమును నాశనం నుండి తప్పించుటకు ఆయన యాకోబు సొంత కుమారుని ఆ గొప్ప దేశములో రెండవ అధికారిగా నియమించెను. ప్రపంచలో ఆ భాగమును బాధిస్తున్న గొప్ప కరువు సమయంలో పరిసర దేశాల నుండి ఐగుప్తుకు వచ్చిన అనేకమందితో పాటు ఐగుప్తీయులను కరువు నుండి తప్పించుటకు దేవుని ప్రతినిధిగా యోసేపు పనిచేసెను. దేవుడు అబ్రాహాముకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం అబ్రాహాము సంతానం పై దేవుని దీవెనలు ఇప్పటికే ఇతర దేశాలకు విస్తరించబడ్డాయి.

*పరిపక్వ విశ్వాసం మనల్ని వినయులుగా ఉంచుతుంది మరియు దేవుని తలంపులు మన తలంపులు కావనే విషయాన్ని ఒప్పుకోనుటకు సహాయ పడుతుంది.* వృద్ధుడైన తన తండ్రి మరణించే ముందు తన యిద్దరి కుమారులను దీవిస్తాడని యోసేపు వారిని తీసుకువచ్చినప్పుడు యోసేపు ఈ సత్యమును గూర్చి మరల గుర్తుచేయబడ్డాడు. తన తండ్రియైన ఇస్సాకు హృదయమును విరచి మరియు మోసం చేసి పొందుకున్న మరణ పడక దీవెనలు చాలా ప్రాముఖ్యమైనవి. వాస్తవంగా, తనను అత్యధికంగా దీవించి, బానిసగా చెరలో నున్న వానిని ఐగుప్తుకు అధికారిగా సంపన్నుడిగా లేవనెత్తి మరియు ప్రజలకు రక్షకుడిగా చేసిన దేవునికి సమస్తము ఋణపడి యున్నాడన్న విషయం యోసేపుకు తెలుసు. అనుకోకుండా, జ్ఞానంతో, సంపదతో మరియు బలముతో దీవించబడినవారు తప్పు చేయకూడదనే ఆలోచనకు ఉశికొల్పబడియుండవచ్చు; దేవుని చిత్తంతో వారి చిత్తాన్ని అనుమానించవచ్చు.

యాకోబు తన కుడిహస్తమును మనష్షే మీద మరియు తన యెడమ హస్తమును ఎఫ్రాయిము మీద ఉంచునట్లు దృష్టి మందము కలిగిన వారి తాత యెదుట యోసేపు పిల్లలను నిలబెట్టినప్పుడు, ఖచ్చితముగా ఇదే జరిగింది (48:13). యాకోబు సావధానంగా తన చేతులను అడ్డంగా అనగా తన కుడి హస్తమును ఎఫ్రాయిము పై మరియు తన యెడమ హస్తమును మనష్షేపై (48:14) ఉంచి దీవెన వాక్కులను పలికెను (48:15, 16). అతని తండ్రి చేయుచున్నది యోసేపు చూచినపప్పుడు, ఆయన తప్పుగా అనుకున్న దానిని సరిచేయుటకు ప్రయత్నించెను (48:17, 18). ఈ సందర్భంలో, వాస్తవంగా గ్రుడ్డివాడైన, యాకోబుకు, యోసేపు కంటే దేవుని చిత్తాన్ని గ్రహించే ఆత్మీయ గ్రహింపు ఉంది. సాధారణంగా, యోసేపుకు చురుకైన ఆత్మీయ దృష్టి ఉంది, కానీ ఈ దీవెనల విషయమై దేవుని చిత్తాన్ని గ్రహించలేని గ్రుడ్డివాడు. అందుచేత, తన చేతుల్ని వేనుదీసి మనష్షేకు ప్రాముఖ్యత ఇవ్వాలనే యోసేపు ఆలోచనను యాకోబు తిరస్కరించెను. అతను జవాబు ఏంటంటే "అది నాకు తెలియును నా కుమారుడా అది నాకు తెలియును." వృద్ధుడు అతని మనవళ్లు ఇద్దర్ని దీవించెను కానీ, మనష్షేకిచ్చిన దానికంటే గొప్ప దీవెనను ఎఫ్రాయిముకు ఇచ్చెను (48:19).

మోసగాడైన యాకోబు తన మునుపటి జీవితంలో, అతనికతను తరచు మోసం

చేసుకుని మరియు తన సొంత చెడు కార్యాలకు గల పరిణామాలు ముందుగా చూచుటలో కష్టం అనిపించింది. అనేక పరిణామాల్లో, అతడు దేవుని జ్ఞానమును అనుసరించలేదు కానీ, భూసంబంధమైన జ్ఞానమును అనుసరించెను (యాకోబు 3:13-18). అయితే, తన జీవితం క్షీణిస్తున్న సంవత్సరాలలో, మరియు ముఖ్యంగా మరణచ్ఛాయలో ఉన్నప్పుడు, దేవుడు అనుకున్న విధంగా అతని జీవితం మారింది. అతడు అనేకమార్లు ఆటంకపరచినప్పటికీ, తగిన సమయంలో తగిన కార్యము చేయు యుక్తమైన పాత్రగా చేయుటకు పరమ కుమ్మరి అతనిని తరచుగా రూపించి పునర్నిర్మించాడు (యిర్మీయా 18:3, 4). మనష్షే కాకుండా ఎఫ్రాయిముకు గొప్ప దీవెనలు ఇచ్చినప్పుడు అతడు దేవుని చిత్తానుసారంగా పని చేసాడు. ఏశావు కంటే దీవెనలు పొందుకోడానికి చిన్నకుమారుడైన యాకోబు నిర్ణయింపబడ్డాడు. అయితే, అతడు అబద్దాలతో మరియు కపటముతో దానిని పొందుకొన్నాడు (25:21-34; 27:1-41). అతని వృద్ధాప్యంలో, యోసేపు చిన్నకుమారిని సంతానం పెద్దకుమారుని సంతానం కంటే గొప్పదౌతుందని దేవుని జ్ఞానం[16] ద్వార అతడు స్పష్టంగా తెలుసుకొనెను. అందుచేత, యోసేపు ఆక్షేపణలు చేసినప్పటికీ, ఎఫ్రాయిముకు గొప్పదీవెనలు ఇచ్చుటలో అతడు స్థిరముగా ఉన్నాడు.

యోసేపు వలె, బైబిల్ ప్రవక్తలకు భవిష్యత్తులో జరిగే సంఘటనలను గూర్చి ముందుగా తెలియజేసేటట్లు చేసింది దేవుని జ్ఞానమని మనం గుర్తించగలగాలి దేవుని చిత్తాన్ని తన చిత్తంగా అనుమానించే వ్యక్తికి విషాద ఫలితాలు ఉంటాయి. మనష్షే మరియు ఎఫ్రాయిము పాత్రల పట్ల యోసేపు సరియైన వాడుగా ఉందనడంలో అనుమానం లేదు, అందుచేత అతడు తన తండ్రి దీవెనలను తారుమారు చేయడానికి ప్రయత్నించాడు. ఇది చూడడానికి కష్టంగా అనిపించవచ్చు, ఈ సమయంలో భవిష్యత్తును గూర్చి ఖచ్చితంగా చెప్పిన యోసేపు తన కుమారుల భావితరములను బట్టి పొరపాటుపడ్డాడు. ఆయనకు యోగ్యముగా, ఈ విషయమును బట్టి యాకోబును సవాలు చేయుట కొనసాగించి మరియు వారి మధ్య విభేదాలకు కారణం అవ్వలేదు. మానవుని తలంపులు దేవుని తలంపులు కావని అతడికి అర్థమై యుండవచ్చు (యెషయా 55:8, 9).

దేవుని కుమారుడను యేసు యొక్క మెస్సీయత్వమును గూర్చి సరిగా సాక్ష్యమిచ్చిన బాప్తిస్మమిచ్చు యోహాను గూర్చి నమోదు చేయబడిన దానిలో ఈ సిద్ధాంతం యొక్క మరొక ఉదాహరణ కనిపిస్తుంది (మార్కు 1:1-11; యోహాను 1:19-34). యోహాను చెరలో పెట్టబడిన తరువాత, "రాబోవు వాడవు (మెస్సీయ) నీవేనా? మేము మరియొకని కొరకు కనిపెట్టవలెనా?" అని అడుగుటకు తన శిష్యులను పంపెను (మత్తయి 11:3). యేసు తన మెస్సీయత్వము గూర్చి యోహాను అనుచరులకు పునరుద్ఘాటిస్తూ ప్రవచనం ప్రకారం బీదలకు తన బోధను మరియు రోగులను బాగుచేసే పరిచర్య గూర్చి చెప్పెను (మత్తయి 11:4, 5; యెషయా 35:5; 61:1). యోహాను దర్యాప్తు శిష్యులు తమతో అతని యొద్దకు తీసుకు వెళ్లుటకు ప్రభువు యొక్క విడిపోయే పదాలు ఏంటంటే "నా విషయమై

అభ్యంతరపడనివాడు ధన్యుడు" (మత్తయి 11:6). అతను వేసిన ప్రశ్నకు యోహాను ప్రవచన పరిచర్య చెల్లుబాటును యేసు తిరస్కరించలేదు; వ్యతిరకంగా, అతనికిని మరియు అతని రాజ్యాధికారమునకు ఆయన సాక్ష్యమిచ్చెను గనుక ప్రవక్తలందరిలో యోహాను గొప్పవాడని అయన చెప్పెను (మత్తయి 11:10, 11).

రాబోయే రాజ్యం యొక్క స్వభావం గురించి దేవుడు యోహానుకు బహిర్గతం చేయలేదు; అందుచేత, మెస్సీయ దుష్టుడైన హేరోదును తన సింహాసనం నుండి తొలగించి, పాలస్తీన నుండి రోమీయులను వెలుపలకు పారద్రోలి యూదా రాజకీయ/సైనిక దళ రాజ్యంను ఏర్పాటు చేస్తున్నాడని అతని తోటి యూదుల అనుకున్న విధంగా, అతడు కూడా అనుకొన్నాడు. అతనికి పూర్తి అవగాహన లేకపోయినా, యేసును గూర్చి సమూహాలకు యోహాను ఇచ్చిన సాక్ష్యం సత్యం: అతడు మెస్సీయ (దేవుని కుమారుడు) మరియు నిత్యరాజ్యమునకు రాజు (2 సమూయేలు 7:12-16; కీర్తనలు 2:6, 7; 110:1, 2, 4 చూడండి). ఈ భాగాలకు దావీదు మరియు సొలొమోను ద్వార ఒక ప్రాథమిక సఫలీకృతం కలిగింది, కానీ అంతిమ సఫలీకృతం యేసు మరణము, సమాధి, మరియు పునరుత్థానమును కలిగి యుంది. నలభై దినాలు ఆయన వారితో ఉండి, పరలోకంలో దేవుని సింహాసనమునకు ఆరోహణమయ్యే ముందు మరణము నుండి తిరిగి లేచానను అమోఘమైన రుజువును చూపించాడు. చివరిగా, పెంతెకొస్తు దినమందు, అపొస్తులుల పైకి పరిశుద్ధాత్మ వచ్చింది. ప్రవచనాల నేరవేర్పుగా యేసు దావీదు సింహాసనం పై తన స్థానమును పొందుకున్నాడని పేతురు బోధించెను. పేతురు సందేశ ఫలితం అసాధారణమైనది: మూడు వేలమంది ప్రజలు తమ పాపములను ఒప్పుకొని మరియు సువార్తకు విధేయత చూపి, శాశ్వత పరలోక రాజ్యంలో పౌరులు అయ్యారు (అపొస్తలుల కార్యములు 2:22-47).

మెస్సీయ యొక్క స్వభావం మరియు ఆయన రాజ్యం గూర్చిన ప్రవచనాలు అనేకం మరియు వైవిధం. మెస్సీయను వ్యక్తి గురించి మరియు ఆయన రాజ్య స్వభావం గురించి ఏ ప్రవక్త కూడా సంపూర్ణ సత్యమును చెప్పలేదు. బదులుగా, దేవుడు సుదీర్ఘకాలంలో మరియు విభిన్న పరిస్థితుల్లో ఆయన ప్రణాళికలో గల వివిధ భాగాలను మరియు లక్షణాలను వివిధ ప్రవక్తలకు బహిర్గత పరచాడు (1 పేతురు 1:10, 11). అదే అబ్రాహాము వారసుల భవిష్యత్తు గురించి నిజమైంది. దేవుని ప్రజలు యాకోబు ద్వార వాగ్దాన దేశంలో పన్నెండు గోత్రలుగా విస్తరించబడి వివిధ పాత్రలుగా ఉంటారనే ఆలోచన క్రమంగా సుదీర్ఘకాలంలో వివిధ వ్యక్తుల ద్వార బహిర్గతమైంది.

సూచనలు

[1]ఓలం ఎల్లప్పుడు "నిత్యం" అని అర్థం ఇవ్వదు; ఇక్కడ దీని అర్థం "వయస్సు అయిపోవడం" లేదా "ఎక్కువ కాలం వరకు" (13:14, 15). [2]మనుమళ్లు తాతల చేత దత్తతు తీసుకొనబడిన పశ్చిమ ఆసియాలో మరో ఉదాహరణ కొరకు, Isaac Mendelsohn, "A Ugaritic Parallel to the Adoption of Ephraim and Manasseh," *Israel Exploration Journal* 9, no. 3 (1959): 180–83 చూడండి. [3]మనష్షే మొదట పుట్టినవాడు అయినప్పటికీ జాబితాలో యాకోబు మనష్షేను ఎఫ్రాయిము కంటే ముందు ఉంచాడు. కథ గడిచేకొద్దీ ఈ క్రమము యొక్క ప్రాధాన్యత కనిపిస్తుంది. [4]జన్మహక్కు దీవెన ప్రధానం చేయబడినవాడు వారసత్వంగా రెండింతల ఆస్తులను పొందుకుంటాడు. అయితే, ఈ సందర్భంలో, యోసేపుకు బదిలీ చేయబడి ఆయన ద్వార యాకోబు దత్తతు తీసుకున్న అతని కుమారులైన మనష్షేకు మరియు ఎఫ్రాయిముకు జారీచేయబడింది. [5]Kenneth A. Mathews, *Genesis 11:27—50:26*, The New American Commentary, vol. 1B (Nashville: Broadman & Holman Publishers, 2005), 875. [6]Bruce K. Waltke, *Genesis: A Commentary* (Grand Rapids, Mich.: Zondervan Publishers, 2001), 597. [7]యాకోబు "మరణించుచుండగా" యోసేపు పిల్లలను దీవించెనని హెబ్రీ. 11:21 చెబుతుంది. [8]వాక్యాలన్నిటిలో, కుడిప్రక్క అనేది గౌరవనీయమైన మరియు దీవెనకరమైన స్థలము అని సూచిస్తుంది (కీర్తనలు 110:1; మత్తయి 25:33; హెబ్రీ. 1:3). [9]జ్యేష్ఠకుమారులకు ఇచ్చే రెండింతలు అనే సంప్రదాయం తరువాత మోషే ధర్మశాస్త్రంలో భాగం అయ్యింది (ద్వితీయోపదేశకాండము 21:15-17). [10]యాకోబు వివరణలో "దూత" అను పదము "దేవుడు" అను దానకి సమాంతరంగా ఉంది. అనేక బైబిల్ ప్రకరణాలలో దేవుడు మాట్లాడినట్టుడా మరియు అతనికి ప్రతినిధిగా మాట్లాడిన వారిని "దేవుని దూత" అని సూచిస్తుంది (16:7-13; 18:1-20). యాకోబు పెనుగులాడిన "మనిషి" "దేవుడు" అని కూడా పిలువబడతాడు మరియు స్పష్టంగా దేవుని దూత (32:24-30).

[11]Victor P. Hamilton, "שְׁכֶם," in *TWOT*, 2:924–25. [12]48:22లో కొన్ని వెర్షన్లలో "షెకెము" అని ఉంది (NAB; NJB; TEV), కానీ వేరే వాటిల్లో "పర్వతవాలు" (RSV; ESV) లేదా "భూమి శిఖరం" (NIV) అని ఉంటుంది. [13]"అమోరీయులు" అనేది షెకెము లో హివ్వీయులను (34:2) కూడా కలిగియున్న ఇశ్రాయెలీయుల కంటే ముందుగ కనానులో నివసించిన (15:16) ప్రజలను సూచిస్తుంది. [14]షిమ్యోను గోత్రం తరువాత యూదా గోత్రంలో విలీనం చేయబడింది, మరియు లేవీ గోత్రం మాత్రం భూమిని పొందుకోలేదు. బదులుగా, కనాను దేశమందంతట లేవీ నగరాలు వారికి ఇవ్వబడినవి. [15]రాహేలు ఆమె తండ్రి యొద్ద దొంగిలించిన గృహ దేవుళ్లతో (31:30-35) సహా సమూహము విగ్రహాలను విసర్జించి, మరియు వాటిని షెకెము దగ్గరనున్న మస్తకి వృక్షము క్రింద వాటిని దాచిపెట్టెను (35:4). [16]దేవుడు అతనికి తెలియపరచకుండ, వంద సంవత్సరాలకు ముందే తన యిద్దరి కుమారుల సంతానము గూర్చిన భవిష్యత్తు యాకోబుకు ఎలా తెలుసు?